RNI NO TGTEL/25/A3369

సమస్త ప్రక్షాళనం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 191 ఎడిటర్ : జె. భాస్కర్, ఆదివారం 08-11-2026 పేజీలు : 04 వెల : 2/-

- ప్రాజెక్టుల్లో నీళ్లన్నీ తాగేందుకే.. రైతులకు సీఎం రేవంత్ కీలక హెచ్చరిక!
- సంక్రాంతి తర్వాత అన్ని జిల్లాల్లో పర్యటిస్తానన్న సీఎం రేవంత్
- ఎల్‌నినోతో వర్షాభావ పరిస్థితులుంటాయని ప్రజలకు అప్రమత్తం
- ప్రాజెక్టుల్లోని నీళ్లు తాగునీటికే సరిపోతాయని స్పష్టీకరణ
- రైతులు ఆరుతడి పంటలే సాగు చేయాలని సూచన
- గడ్డం పెంచుకున్నంత మాత్రాన తనలా మారలేరంటూ కేటీఆర్‌పై విమర్శలు
- మేడిగడ్డ తామే కట్టామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నేతలు, అది కూలిపోతే మాత్రం బాధ్యత తీసుకోవడం లేదని ముఖ్యమంత్రి విమర్శించారు.

మేడిగడ్డ వద్ద పాతిపెట్టడమే వాళ్లకు సరైన శిక్ష



పదేళ్లలో పాలమూరు జిల్లాలో ఏ ప్రాజెక్టును కేసీఆర్ పూర్తి చేయలేదని, పదేళ్లలో రూ.20 లక్షల కోట్ల బడ్జెట్ చేతికి వచ్చినా ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ వరప్రదాయనిగా మారే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టారని, ప్రాజెక్టు పేరు మార్చి, స్థలం మార్చి, అంచనాలు పెంచి కాళేశ్వరం కట్టారని, కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ హయాంలోనే కట్టారని, అప్పుడే కుప్పకూలిందని విమర్శలు చేశారు. కొడంగల్ నియోజకవర్గం హకీంపేటలో సీఎం పర్యటించారు. హకీంపేటలో అగ్రి ఎక్స్‌పో స్టాల్లను పరిశీలించారు. రైతుమేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను సీఎం ప్రారంభించారు. బహిరంగ సభలో మట్లాడుతూ గత ప్రభుత్వంపై నిప్పులు కురిపించారు. అనంతరం ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

కట్టామని చెప్పుకుంటారు – కూలితే మాత్రం బాధ్యత తీసుకోరు

ఎల్‌నినో విషయంలోనూ బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దానివల్ల ప్రపంచవ్యాప్తంగా కరవు వస్తే తెలంగాణలోనే వచ్చినట్లు మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును పక్కనుండి కట్టించానని హరీశ్‌రావు గొప్పగా చెప్పుకున్నారని, తన పేరు హరీశ్‌రావు కాదని, కాళేశ్వరరావు అని నాటి గవర్నర్‌తో భజన చేయించుకున్నారని ఎద్దేవా చేశారు. తామే కట్టామని గొప్పలు చెప్పుకున్న వాళ్లు ఇప్పుడు మేడిగడ్డ కూలిపోతే ఎందుకు బాధ్యత వహించట్లేదని నిలదీశారు.

పాలమూరు జిల్లాను పట్టించుకున్నవాళ్లే లేరు

మేడిగడ్డ వద్ద వాళ్లను పాతిపెట్టడమే వాళ్లకు సరైన శిక్ష అని సీఎం నిప్పులు చెరిగారు. మేడిగడ్డ బ్యారేజీలో నీళ్లు నిల్వ లేకపోతే కన్నెపల్లి పంపులు పనిచేయవని, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టుల్లోనూ నీళ్లు నిల్వ చేయలేని దుస్థితి అని అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు. మేడిగడ్డతో సంబంధం లేకుండా నీళ్లు ఎత్తిపోసేది ఉంటే మరి అది ఎందుకు కట్టినట్లు? అని నిలదీశారు. పదేళ్లపాటు పాలమూరు జిల్లాను పట్టించుకున్నవాళ్లే లేరని వెల్లడించారు.

"కేసీఆర్ పదేళ్లలో కొడంగల్‌కు ఏమైనా ఇచ్చారా?

పదేళ్లపాటు కొడంగల్‌కు నీళ్లు, నిధులు, ప్రాజెక్టులు ఏమీ ఇవ్వలేదు. ప్రాజెక్టులకు భూములు

మిగతా 2లో





తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు. ఈ రెండు తెలుగు రాష్ట్ర ప్రజలందరి ప్రతి ఒక్కరి కుటుంబంలో వారి వారి జీవితంలో చీకట్లను తొలగించి వెలుగులు నింపే దీపావళి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

లక్ష్మీదేవి అనుగ్రహం కొలువై ఉండాలని, మీ కుటుంబంలో సిరి సంపదలు, సంతోషాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను.

: మీ సమస్త ప్రక్షాళనం తెలుగు దినపత్రిక
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్ జే.భాస్కర్

మురసు తుఫాన్ నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష..

రేపటిలోగా నిత్యావసరాల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశం



2లో

- ఈ నెల 9లోగా పంట నష్టం అంచనాలు పూర్తి
- ఉద్యాన పంటల నష్టం అంచనాలు 92 శాతం పూర్తి
- తుపాను ప్రభావిత 1,825 గ్రామాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనులు • ఇప్పటివరకు 3.82 లక్షల కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ
- రైతుబజార్లలో కిలో ఉల్లిపాయలు రూ.35కే విక్రయం
- రేషన్ దుకాణాల్లో తక్కువ ధరలకు పామాయిల్, కందిపప్పు, గోధుమ పిండి

ఈ20 పెట్రోల్ నూటికి నూరు శాతం నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగానే ఉంది : కేంద్రం క్లారిటీ



2లో

అయోధ్యలో దీపాల వెలుగులు

- సరయూ తీరంలో 30 లక్షలకుపైగా దీపాలతో వైభవంగా దీపోత్సవం!

- దీపావళికి ముందు అయోధ్యలో పదో దీపోత్సవం ఘనంగా నిర్వహించారు.
- సరయూ నది తీరంలోని 56 ఘాట్లపై 30 లక్షలకుపైగా దీపాల్ని వెలిగించారు.

2లో






2లో

రాజీవ్ ఆ మాట చెప్పగానే నా గుండెల్లో ఎవరో కత్తి దించినట్లు అనిపించింది

- ఇందిరా గాంధీ హత్య జరిగిన రోజే రాజీవ్‌ను ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయాలని కోరినప్పుడు తన గుండె పగిలినంత పనైందని సోనియా గాంధీ గుర్తుచేసుకున్నారు.

కొడంగల్ టెండర్లలో పొంగులేటి కంపెనీకి లబ్ధి

- కొడంగల్ ఎత్తిపోతలలో భారీ అవకతవకలు జరిగాయన్న కేటీఆర్
- రూ.1450 కోట్ల నుంచి రూ.6825 కోట్లకు ప్రాజెక్టు వ్యయాన్ని పెంచారని విమర్శ • ఇది క్రోనీ క్యాపిటలిజం, పగటి దోపిడీ అంటూ తీవ్ర విమర్శ



2లో

గాంధీ, నెహ్రూల స్థాయి మీకు లేదు'- ప్రధాని మోదీపై అభిజీత్ దీప్కే తీవ్ర విమర్శలు

- ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు వ్యతిరేకంగా కొచ్చిలో తలపెట్టనున్న 'జంతర్ మంతర్ ఎట్ కొచ్చి' నిరసనలో పాల్గొనడానికి శనివారం అభిజీత్ దీప్కే కేరళకు చేరుకున్నారు.



2

ప్రధాని మోదీ ప్రభుత్వంపై కాక్రోచ్ జనతాపార్టీ(సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే శనివారం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూలను వరుసగా భారతదేశ ఆత్మ, వెన్నెముక, మేధస్సుగా అభివర్ణించారు.

12 ఏళ్లుగా అధికారంలో ఉన్న మోదీ, మరో 120 ఏళ్లు అధికారంలో ఉన్నాసరే ఆ మహానాయకుల కంటే గొప్పవాడు కాలేరని విమర్శించారు. "స్వాతంత్ర్య సమరంలో మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న భావజాల సంస్థ ఎలాంటి పాత్ర పోషించలేదు. కేవలం వలస పాలకులకు సేవ చేయడానికే పరిమితమైంది.

మేడిగడ్డ వద్ద పాతిపెట్టడమే వాళ్లకు సరైన శిక్ష

కోల్పోతున్న వారికి ఎకరాకు రూ.20 లక్షలు ఇస్తున్నాం. ఆనాడు ఎకరాకు రూ.2 లక్షలు ఇచ్చేందుకు కూడా కేసీఆర్‌కు మనసొప్పలేదు. కొడంగల్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులపై తమ పత్రికల్లో విషం చిమ్ముతున్నారు. మూడేళ్లలో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రజల కోసం పనిచేస్తున్నా".

తాండూరు కందిపప్పుకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు

లగచర్ల విషయంలోనూ అబద్ధాలు చెప్పి రైతులను భయపెట్టారని సీఎం ఆరోపించారు. దిల్లీ- నొయిడా తరహాలో హైదరాబాద్-లగచర్ల అభివృద్ధి చెందుతుందని, లగచర్లలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్దపెద్ద కంపెనీలు వస్తున్నాయని తెలిపారు. హకీంపేటలో 250 ఎకరాల్లో ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. ఉన్నత విద్యా సంస్థలన్నీ ఒకేచోట ఉండేలా హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నామని వెల్లడించారు. తాండూరు కందిపప్పు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని కొనియాడారు. ఇప్పుడు తాండూరు కందిపప్పు చాలా దేశాలకు ఎగుమతి అవుతోందని ఆనందం వ్యక్తం చేశారు. "9న కొడంగల్‌లో రూ.10 వేల కోట్ల పనులను ప్రారంభించను న్నాం. వేషాలు మార్చి నంత మాత్రాన కేటీఆర్ ఎప్పుడూ రేవంత్‌రెడ్డి కాలేరు. తెలంగాణ ప్రజలు ఎప్పుడూ క్షమించరాని తప్పులు కేసీఆర్ కుటుంబం చేసింది. ఇసుక వ్యాపారానికి అడ్డువస్తున్నారని నేరెళ్ల దళితులను వేధించింది ఎవరూ మర్చిపోలేదు. గిట్టుబాటు ధర అడిగినందుకు ఖమ్మంలో రైతులకు బేడీలు వేసిన విషయాన్ని మర్చిపోలేదు".

నీటిని పొదుపుగా వాడుకోవాలి

రాబోయే రోజుల్లో ఎండలు మరింత తీవ్రం అవుతాయని, యాసంగిలో ఆరుతడి పంటలు మాత్రమే వేయాలని, విపక్ష నేతల తప్పుడు మాటలు నమ్మి మోసపోవద్దని రైతులకు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జులై వరకు వర్షాలు వచ్చే అవకాశాలు లేవని ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అందరం కలిసికట్టుగా ఉండి ఎల్‌నినోను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. తమను గెలిపించలేదని ప్రజలపై కేసీఆర్ కుటుంబం పగబట్టిందని, ఓటు వేయలేదనే కక్షతో అబద్ధాలు చెప్పి ఆగం చేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యే అవకాశముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రాజెక్టుల్లో ప్రస్తుతం ఉన్న నీళ్లు తాగునీటి అవసరాలకే సరిపోతాయని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, రైతులు ఆరుతడి పంటలే సాగు చేయాలని సూచించారు. ఎల్‌నినోపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. కష్టకాలంలో ప్రజలకు అండగా ఉండాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అందరం కలిసికట్టుగా పరిస్థితులను ఎదుర్కొందామని పిలుపునిచ్చారు.

సంక్రాంతి తర్వాత రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని సీఎం ప్రకటించారు. మూడు రోజుల కొడంగల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా శనివారం హకీంపేట, దుద్యాల మండలాల్లో రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించారు. పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. హకీంపేటలో నిర్మిస్తున్న ఎడ్యుకేషన్ హబ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో బీఆర్ఎస్ నేతలపై విమర్శలు గుప్పించారు.

ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం ఉంటే తెలంగాణలోనే కరవు వచ్చినట్లు బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని రేవంత్ విమర్శించారు. బావబామ్మర్దులు ఊళ్లపై పడి అబద్ధాలు చెబుతారని, వారి మాటలు విని రైతులు నష్టపోవద్దని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరి వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటల జోలికి వెళ్లకుండా ఆరుతడి పంటలు సాగు చేయాలని కోరారు.

మేడిగడ్డ నుంచి నీళ్లు ఎత్తిపోసుకోకపోవడం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు నీళ్లు వెళ్తున్నాయన్న బీఆర్ఎస్ ఆరోపణల్లో నిజం లేదని సీఎం అన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో 16 టీఎంసీల నీరు ఉంటేనే కన్నెపల్లి నుంచి ఎత్తిపోసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లు దించే పరిస్థితి కూడా లేదన్నారు. బీఆర్ఎస్ అవినీతి వల్లే ఈ మూడు బ్యారేజీలు పనిచేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన దేవాదుల, వైఎస్సార్ ప్రారంభించిన ప్రాజెక్టులే ప్రస్తుతం రైతులకు, ఖమ్మం జిల్లాకు అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

పాలమూరు నుంచి గెలిచిన కేసీఆర్ భారీ బడ్జెట్ ఖర్చు చేసినా అక్కడి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని రేవంత్ విమర్శించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి పేరు, స్థలం, అంచనాలు మార్చి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ పాలనలోనే కూలిపోయిందని ఆరోపించారు. వచ్చే డిసెంబరులో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు స్పీకర్ అనుమతి కోరుతున్నామని, ఆ సమావేశాల్లో ఎల్‌నినో, కాళేశ్వరం అంశాలపై చర్చించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు.కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకం అంచనాలు పెంచడంపై కేటీఆర్ చేస్తున్న విమర్శలకూ సీఎం సమాధానమిచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొడంగల్ ప్రాంతానికి ఏం చేశారని ప్రశ్నించారు. గతంలో ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ.2 లక్షలు ఇచ్చేందుకు కూడా కేసీఆర్ ప్రభుత్వం ముందుకు రాలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం మాత్రం భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.20 లక్షల వరకు పరిహారం ఇస్తోందన్నారు. హైదరాబాద్-లగచర్ల ప్రాంతాన్ని ఢిల్లీ-నోయిడా తరహాలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, అక్కడ పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద కంపెనీలు వస్తున్నాయని తెలిపారు. హకీంపేటలో 250 ఎకరాల్లో ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.

కేటీఆర్ వేషభాషలు మార్చుకున్నా ప్రజలు నమ్మరని రేవంత్ ఎద్దేవా చేశారు. గడ్డం పెంచుకున్నంత మాత్రాన తనలా మారలేరని వ్యాఖ్యానించారు. తాను మూడేళ్లుగా గంట కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నానని చెప్పారు. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని, అబద్ధాలు ప్రచారం చేస్తున్న కుటుంబాన్ని ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

మెరిసేదంతా... బంగారం కాదా?!!

హైదరాబాద్ : బంగారం కొనుగోలుదారులు, నగల వ్యాపారులను ఆందోళనకు గురిచేస్తున్న కొత్త తరహా కల్తీ దందా వెలుగులోకి వచ్చింది. బంగారంలో రుథేనియం, ఇరిడియం, ఓస్మియం వంటి భార లోహాల సన్నని పొడిని కలిపి దాని బరువును కృత్రిమంగా పెంచుతున్నారు. ఈ కల్తీ బంగారం అసలైన బంగారంలా ఉండటమే కాకుండా సాధారణంగా చేసే యాసిడ్ పరీక్ష, టచ్‌స్టోన్(గీటురాయి) పరీక్షల్లోనూ దొరుకడం లేదు. నగలను తయారు చేసేందుకు బంగారాన్ని కరిగించినప్పుడు మాత్రమే అసలు మోసం బయటపడుతున్నది. ఈ కొత్త తరహా కల్తీని మార్కెట్లో 'గోల్డ్ పౌడర్'గా పిలుస్తున్నట్లు వ్యాపార వర్గాలు చెప్తున్నాయి.

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ సరాఫా మార్కెట్లో పనిచేస్తున్న పలువురు నగల తయారీ కళాకారులు బంగారం నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో ఇండోర్ సిల్వర్, గోల్డ్ అండ్ జ్యువెలరీ ట్రేడర్స్ అసోసియేషన్ అత్యవసర సమావేశం నిర్వహించింది. బులియన్ వ్యాపారులు, మధ్యవర్తులు బంగారం కొనుగోలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. 99.50 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం వ్యాపారానికే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు స్థానిక వ్యాపారవర్గాలు తెలిపాయి.

మూడేండ్లుగా భారీ లోహాల కల్తీ ఫిర్యాదులు



రుథేనియం, ఇరిడియం, ఓస్మియం వంటి లోహాలను బంగారంలో కలుపుతున్నారన్న ఫిర్యాదులు గత రెండు మూడేండ్లుగా వస్తున్నాయని వ్యాపారులు చెప్తున్నారు. వీటి సాంద్రత ఎక్కువగా ఉండటంతో తక్కువ పరిమాణంలో కలిపినా బంగారం మొత్తం బరువు పెరుగుతుంది.

మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ మార్గాల ద్వారా ఈ కల్తీ పదార్థాలు భారత మార్కెట్లకు చేరుతున్నట్టు అనుమానిస్తున్నారు. వీటిని చైనాలో తయారు చేస్తున్నారన్న సందేహాలు కూడా ఉన్నప్పటికీ, వాటి మూలాలపై స్వతంత్రంగా నిర్ధారణ కాలేదు. సాధారణ యాసిడ్, గీటురాయి పరీక్షలతో పాటు పాతతరహా క్యారెట్ పరీక్షా యంత్రాలు కూడా ఈ కల్తీని గుర్తించడంలో విఫలమవుతున్నట్టు వ్యాపారులు చెప్తున్నారు. ఎక్స్రే ఫ్లోరోసెన్స్ (ఎక్స్ఆర్ఎఫ్) పరీక్షలు, ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులతో బంగారంలోని ఇతర లోహాల ఉనికిని గుర్తించే అవకాశం ఉన్నది. అందువల్ల బంగారం కొనుగోలు, విక్రయాల్లో నాణ్యతా పరీక్షలను మరింత పటిష్ఠం చేయాల్సిన అవసరం ఏర్పడింది.

వినియోగదారులు ఏం చేయాలి?

- బీఐఎస్ హాల్‌మార్క్, ఆరు అంకెల గుర్తింపు సంఖ్య ఉన్న నగలనే కొనుగోలు చేయాలి.
- బీఐఎస్ కేర్ యాప్‌లో నంబరును నమోదు చేసి నగ వివరాలు, ప్రకటించిన స్వచ్ఛతను పరిశీలించాలి.
- నమ్మకమైన నగల దుకాణాల్లోనే కొనుగోలు చేయాలి.
- కొనుగోలు బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలి.
- అనుమానం ఉంటే పరీక్షా కేంద్రంలో నాణ్యతను పరీక్షించాలి.

రాజీవ్ ఆ మాట చెప్పగానే నా గుండెల్లో ఎవరో కత్తి దించినట్లు అనిపించింది: సోనియా గాంధీ

భారత రాజకీయ చరిత్రలోనే అత్యంత ఉద్వేగభరితమైన పరిణామాలను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (ఛైర్) అధినేత్రి సోనియా గాంధీ తన పుస్తకంలో పంచుకున్నారు. తన అత్త, అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దారుణ హత్యకు గురైన రోజు తన జీవితంలో అత్యంత విషాదకరమైన క్షణాల్లో ఒకటిగా నిలిచిందని గుర్తుచేసుకున్నారు. హత్య జరిగిన రోజునే రాజీవ్ గాంధీ తన వద్దకు వచ్చి, ఆయనను ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాల్సిందిగా కోరారని చెప్పిన క్షణాల గురించి వివరించారు. ఆ మాట వినగానే తన గుండెల్లో ఎవరో కత్తిని నేరుగా దింపినట్లు అనిపించిందని సోనియా గాంధీ తన వేదన గురించి చెప్పారు. ప్రధాని పదవిని చేపడితే ఆయన ప్రాణాలకు ముప్పు పొంచి ఉంటుందని, దయచేసి ఆ పదవిని వద్దని తాను రాజీవ్ గాంధీని వేడుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. అయితే దానికి రాజీవ్ గాంధీ స్పందిస్తూ- తాను పదవి చేపట్టకపోయినా, వారు ఎలాగైనా చంపేస్తారని బదులిచ్చారని ఆమె వెల్లడించారు.

భారత రాజకీయాన్నే మార్చేసిన ఇలాంటి మరెన్నో చారిత్రాత్మక, వ్యక్తిగత ఘట్టాలను సోనియా గాంధీ త్వరలో పుస్తక రూపంలో రానున్న తన ఆత్మకథ (మెమోయిర్) 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్'లో వివరించారు. హార్పర్‌కాలిన్స్ ఇండియా ప్రచురిస్తున్న ఈ పుస్తకం నవంబర్ 10న అధికారికంగా మార్కెట్లోకి అందుబాటులోకి రానుంది. సోనియా గాంధీ చెప్పిన ఈ పుస్తకంలోని కొన్ని భాగాల్ని బ్రిటన్‌కు చెందిన ది గార్డియన్ పత్రిక ప్రచురించగా దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. 1984 అక్టోబర్ 31 నాటి ఆ దురదృష్టకరమైన రోజున జరిగిన ఘటనలను సోనియా గాంధీ వివరించారు. నాటి ప్రధాని ఇందిరా గాంధీ తన సొంత నివాసమైన 1, సఫ్దర్‌జంగ్ రోడ్ వద్ద తన సొంత బాడీగార్డ్స్ చేతిలోనే దారుణ హత్యకు గురైన భయానక క్షణాల్ని ఆమె గుర్తుచేసుకున్నారు.

నా మనసులో అన్నీ అవే ఆలోచనలు!

భారీ ట్రాఫిక్ కారణంగా కారు నెమ్మదిగా కదిలిందని, మధ్యలో సిగ్నల్స్ వద్ద కూడా ఆగాల్సి వచ్చిందని, కారులో సైరన్ కూడా లేదని సోనియా గాంధీ గుర్తుచేసుకున్నారు. ఆస్పత్రికి చేరుకున్న తర్వాత కూడా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. తనకు ఏం జరుగుతుందో అర్థం కాలేదని, రాజీవ్, పిల్లలు ఎక్కడున్నారు, వారిని ఇంటికి ఎలా సురక్షితంగా తీసుకురావాలనే ఎన్నో ఆలోచనలు మనసులో తిరిగాయని పుస్తకంలో రాశారు. 1984 అక్టోబర్ 31 మధ్యాహ్నం 2 గంటలకు ఇందిరా గాంధీ మరణించినట్లు వైద్యులు ప్రకటించగా అప్పటి పరిస్థితి అర్థమై అదుపు చేసుకోలేక ఏడ్చానని సోనియా గాంధీ చెప్పారు. ఇంటికి చేరుకున్నాక పిల్లలు రాహుల్, ప్రియాంక కన్నీళ్లతో తనను కౌగిలించుకున్నారని తెలిపారు. 'ఇంట్లో సిబ్బంది ఏడుస్తుండటం చూసి వారు, 'పాపా ఎక్కడ? దాదీకి ఏమైంది? మీరు నిజం చెప్పట్లేదు' అని వరుసగా ప్రశ్నించారని సోనియా వివరించారు.

పెంగ్విన్ ఇండియా సెన్సార్‌షిప్ వివాదంపై

తన ఆత్మకథ ప్రచురణకు సంబంధించి చెలరేగిన సెన్సార్‌షిప్ వివాదంపైనా సోనియా గాంధీ మౌనం వీడారు. కేంద్ర ప్రభుత్వంపై పుస్తకంలో చేసిన విమర్శల పట్ల పబ్లిషర్ 'పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా' తీవ్ర అసౌకర్యానికి, ఆందోళనకు గురైందని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ప్రచురణ సంస్థ తన పుస్తకాన్ని మార్కెట్లోకి తీసుకురావడానికి వెనుకడుగు వేయడం తనను నిరాశ కలిగించినా, ఇందులో ఆశ్చర్యపోవడానికి ఏమీ లేదని సోనియా గాంధీ స్పష్టం చేశారు. పుస్తకాన్ని ప్రచురించడానికి పెంగ్విన్ సంస్థ తొలుత ఎంతో ఆసక్తి కనబరిచింది. కానీ ఆ తర్వాత భారత్‌లో ప్రచురించలేమని తప్పుకుంది. ఈ క్రమంలోనే దీనిపై ఎట్టకేలకు సోనియా స్పందించారు.

కొడంగల్ టెండర్లలో పొంగులేటి కంపెనీకి లబ్ధి

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. కొడంగల్-నారాయణ పేట-మక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్లలో భారీ అవకతవకలు జరిగాయని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన కంపెనీకి అనుచిత లబ్ధి చేకూర్చారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం 2014లో సుమారు రూ.1,450 కోట్లుగా ఉండగా, దానిని ఇప్పుడు రూ.6,825 కోట్లకు పెంచారని కేటీఆర్ విమర్శించారు. రైతులకు ఇంకా చుక్క నీరు అందకముందే, అంచనా వ్యయాన్ని దాదాపు ఐదు రెట్లు పెంచి రాష్ట్ర సంపదను దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు.

టెండర్ల ప్రక్రియలో మంత్రి పొంగులేటి కంపెనీ ప్రధాన పోటీదారుగా ఉందని, మిగతా కంపెనీలన్నీ నామమాత్రపు పోటీదారులేనని ఆయన ఆరో పించారు.ఈ వ్యవహారంపై కేటీఆర్ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "క్రోనీ క్యాపిటలిజం, పగటి దోపిడీ అనే పదాలు కూడా ఈ దోపిడీ ముందు చాలా చిన్నవి అయిపోతున్నాయి. రాహుల్ గాంధీ గారూ.. ఈ దోపిడీని వర్ణించడానికి దయచేసి ఏదైనా కొత్త పదాన్ని వెతకడంలో నాకు సహాయం చేయండి" అని అన్నారు.

ప్రజల అవసరాలను పక్కనపెట్టి, ప్రాజెక్టుల పేరుతో అంచనాలు పెంచి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. టెండర్ల ప్రక్రియలో పారదర్శకత లేకుండా, తమకు అనుకూలమైన కంపెనీలకే పనులు కట్టబెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. న్నామని చెప్పారు. బీపీటీ రకం బియ్యాన్ని కిలో రూ.49కు అందిస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకు 150 కౌంటర్ల ద్వారా 27,430 క్వింటాళ్ల బియ్యాన్ని విక్రయించగా.. 1.03 లక్షల కుటుంబాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు.

అయోధ్యలో దీపాల వెలుగులు- సరయూ తీరంలో 30 లక్షలకుపైగా దీపాలతో వైభవంగా దీపోత్సవం!

దీపావళి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్య నగరం దీపాల వెలుగులతో ముస్తాబైంది. శనివారం రాత్రి అయోధ్య ధామ్ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సరయూ నదీ తీరాన ఉన్న 56 ఘాట్లలో ఏకంగా 30 లక్షలకుపైగా మట్టి ప్రమిదలను (దీపాలు) వెలిగించి, అత్యంత వైభవంగా 10వ దీపోత్సవ వేడుకల్ని నిర్వహించారు. ఇక్కడ ఘాట్‌లు అన్నీ దీప కాంతులతో వెలుగులీనుతూ అయోధ్య నగర ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని, భక్తుల అపారమైన భక్తిశ్రద్ధలను కళ్లకు కట్టాయి. ఈ చరిత్రాత్మక ఉత్సవానికి భారత ఉపరాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్, ఉత్తర్‌ప్రదేశ్ గవర్నర్ ఆనందిబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హాజరయ్యారు. ఇంకా దేశవ్యాప్తంగా సాధువులు, ఇతర ప్రముఖులు కూడా వేడుకల్లో పాల్గొన్నారు.

రామాయణ ఘట్టాలు

ఈ గ్రాండ్ సెలబ్రేషన్స్‌లో భాగంగా సరయూ ఘాట్ల వద్ద ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున నిర్వహించిన లేజర్ లైట్ అండ్ సౌండ్ షో భక్తుల్ని మంత్ర ముగ్ధులను చేసింది. ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించడానికి దేశవ్యాప్తంగా వేలాది మంది భక్తులు ఘాట్‌ల వద్దకు తరలివచ్చారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు రామాయణంలోని అత్యంత ముఖ్యమైన ఘట్టాలను, కీలక సంఘటనలను ప్రతిబింబించేలా తమ అద్భుత ప్రదర్శనలతో వేదికపై ఆవిష్కరించారు. గత కొన్ని రోజులుగా పకడ్బందీగా సాగుతున్న ఈ 10వ దీపోత్సవం ఏర్పాట్లు శనివారంతో పతాక స్థాయికి చేరాయి.

అయోధ్య మళ్లీ జీవం పోసుకుంది: యోగి ఆదిత్యనాథ్

రామ్ కథా పార్క్‌లో జరిగిన భారీ సభలో సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రసంగించారు. రాముడు, జానకీదేవికి హారతి ఇచ్చి, పూజలు నిర్వహించిన అనంతరం సభలో మాట్లాడారు. అయోధ్య గతంలో ఎదుర్కొన్న పోరాటాలు, ప్రస్తుత అభివృద్ధి, సాంస్కృతిక పునరుజ్జీవనం గురించి ప్రస్తావించారు. రామజన్మభూమి ఉద్యమంలో కరసేవకులు, సాధువులు చేసిన త్యాగాల్ని ఆయన గుర్తుచేశారు. గతంలో రామభక్తులపై కాల్పులు జరిపారని, సాధువులపై లాఠీఛార్జి చేశారని విమర్శించారు. అలాంటి చర్యలకు పాల్పడిన వారు అయోధ్యకు వస్తే ముందుగా రామభక్తులకు, సాధువులకు క్షమాపణలు చెప్పాలని అన్నారు. గతంలో అయోధ్యలో విమానాశ్రయం నిర్మించడం కూడా సాధ్యం కాలేదని, ఇప్పుడు మహర్షి వాల్మీకి పేరుతో అంతర్జాతీయ విమానాశ్రయం ఉందని యోగి పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రామమందిర ప్రాణ ప్రతిష్ఠ జరిగిందని గుర్తుచేశారు. 500 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత అయోధ్యలో రామ్‌లల్లా మళ్లీ కొలువుదీరారని, కరసేవకులు, సాధువుల త్యాగాల ఫలితంగా ఇది సాధ్యమైందని అన్నారు. ఒకప్పుడు రాముడి పేరు పలికినా లాఠీఛార్జిలు, కాల్పులు జరిపిన ప్రాంతం ఇప్పుడు త్రేతాయుగ జ్ఞాపకాలను తలపించేలా మళ్లీ కళకళలాడుతోందని వ్యాఖ్యానించారు. యూపీ గవర్నర్ ఆనందీబెన్ పటేల్ కూడా సరయూ నది తీరంలో జరిగిన దీపోత్సవంలో ప్రసంగించారు. రాముడు ఒక పేరు మాత్రమే కాదని, ఆయన ఒక ఆలోచన, విలువలు, భారత జాతీయ చైతన్యానికి పునాది అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ మార్గదర్శకత్వంలో, సీఎం యోగి నాయకత్వంలో అయోధ్య అభివృద్ధి కొత్త దిశలో సాగుతోందని చెప్పారు. నగరానికి వచ్చే భక్తులు, పర్యటకుల సంఖ్య పెరగడం వల్ల స్థానికంగా ఉపాధి, ఆర్థిక అవకాశాలు విస్తరిస్తున్నాయని తెలిపారు. హోటళ్లు, అతిథి గృహాలు, రవాణా, హస్త కళలు, పూజా సామగ్రి, పూలు, స్థానిక ఉత్పత్తుల రంగాల్లో వేలాది కుటుంబాలకు ఉపాధి అవకాశాలు ఏర్పడుతున్నాయని వివరించారు.

ఈ20 పెట్రోల్ నూటికి నూరు శాతం నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగానే ఉంది : కేంద్రం క్లారిటీ

కర్ణాటకలోని కొన్ని పెట్రోల్ బంకుల్లో నిబంధనలకు విరుద్ధంగా 20శాతానికి మించి ఇథనాల్ కలిపిన ఇంధనాన్ని విక్రయిస్తున్నారన్న ఆరోపణలపై పెట్రోలియం శాఖ స్పందించింది. పరిమితికి మించి 31 శాతం వరకు ఇథనాల్ కలిపి పెట్రోల్ సరఫరా చేస్తున్నారన్న రాష్ట్ర ప్రభుత్వ ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం, శాస్త్రీయ ఆధారాలు లేవని పెట్రోలియం, సహజ వాయువు శాఖ ప్రకటన విడుదల చేసింది. దేశవ్యాప్తంగా 893 పెట్రోల్ శాంపిల్స్‌ను పరీక్షించామని తెలిపింది. కర్ణాటక నుంచి సేకరించిన 56 శాంపిల్స్‌లో సగటున 19.30 శాతం ఇథనాల్ మాత్రమే నమోదైందని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా ఈ20 పెట్రోల్ నూటికి నూరు శాతం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలకు లోబడే ఉందని వెల్లడించింది.

కర్ణాటక అధికారులు నిర్వహించిన తనిఖీలు నిబంధనలకు విరుద్ధంగా సాగాయని కేంద్రం తప్పుబట్టింది. చట్టప్రకారం ఆరు శాంపిల్స్ సేకరించి డీలర్‌కు, సంబంధిత అధికారులకు ఇవ్వాల్సి ఉండగా బాధ్యుల ప్రమేయం లేకుండానే ఏకపక్షంగా శాంపిల్స్ సేకరించారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ గుర్తింపు పొందిన ల్యాబ్‌లలో కాకుండా ఒక థర్డ్ పార్టీ ల్యాబ్‌లో పరీక్షలు జరిపారని పేర్కొంది. డిపోల వద్ద పెట్రోల్‌లో ఇథనాల్ కలపడం అనేది పూర్తిగా ఆటోమేటెడ్ సిస్టమ్స్ ద్వారా జరుగుతుందని, పరిమితికి మించి కలిసే ఆస్కారమే లేదని పెట్రోలియం శాఖ వివరించింది. సాంకేతిక పరీక్షల ప్రకారం ఆ ఆరోపణల్లో నిజం లేదని ×రూ, ద్రీరూ, ఞరూ స్పష్టం చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. అయితే అక్టోబర్‌లో శాంపిల్స్ సేకరణ, పరీక్షా విధానంపై చమురు సంస్థలు అభ్యంతరం వ్యక్తం చేశాయని పేర్కొంది.

ప్రతినిధులు లేకుండానే శాంపిల్స్ సేకరణ

నిబంధనల ప్రకారం పెట్రోల్ పరీక్ష కోసం ఒక్కో లీటరు చొప్పున 6నమూనాలను సేకరించాల్సి ఉంటుంది. అందులో రెండింటిని రసీదు తీసుకుని డీలర్‌కు ఇవ్వాలి. మరో రెండింటిని ఆయిల్ కంపెనీ లేదా సంబంధిత శాఖ వద్ద ఉంచుకుని, మిగిలిన రెండు నమూనాలను గుర్తింపు పొందిన ల్యాబ్‌కు పంపాలి. ఈ శాంపిల్స్‌పై సంబంధిత అధికారుల సంతకాలతోపాటు పరీక్షా ఫలితాలను నిర్దిష్ట గడువులోగా డీలర్‌కు, ఆయిల్ కంపెనీకి అందజేయాల్సి ఉంటుంది. కానీ అక్టోబర్‌లో మాత్రం ఆయిల్ కంపెనీల ప్రతినిధులు లేకుండానే శాంపిల్స్ సేకరించినట్లు పెట్రోలియం శాఖ తెలిపింది. అంతేకాకుండా స్టేట్ లెవల్ కోఆర్డినేటర్ ద్వారా తమకు రావాల్సిన నమూనాలు, బంకులవారీగా వివరాలు, ల్యాబ్ రిపోర్టులు ఇప్పటివరకు ఆయిల్ కంపెనీలకు అందలేదని కేంద్ర పెట్రోలియం శాఖ తన ప్రకటనలో స్పష్టం చేసింది. కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియా గాంధీ తాను ధరించిన ఇటాలియన్ లెన్స్‌లు తీసి చూస్తే 12 ఏళ్లుగా దేశం అన్ని రంగాల్లో సాధించిన పురోగతి కనిపిస్తుందని బీజేపీ విమర్శించింది. మోదీ హయాంలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయన్న సోనియా వ్యాఖ్యలను తప్పుబట్టిన బీజేపీ, 7.8 వృద్ధి రేటుతో భారత్ ప్రపంచ శక్తిగా మారుతోందని వివరించింది. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దేశంలో ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని సోనియాగాంధీ సమర్థించారని, కానీ ఆమ్రో= టీంలు చేస్తున్న ప్రయత్నాలు వాస్తవాన్ని దాచలేవని పేర్కొంది. కులం, మతం ఆధారంగా దేశాన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ విభజిస్తోందని బీజేపీ సీనియర్ నేత తరుణ్‌చుగ్ అన్నారు. సోనియాగాంధీ రాయాల్సింది తన ఆత్మకథ కాదని, బోఫోర్స్ వంటి అనేక కుంభకోణాలు, సిక్కు వ్యతిరేక అల్లర్లు, భోపాల్ గ్యాస్ దుర్ఘటన నిందితుల పరారీ గురించి రాయాలని విమర్శించారు. బట్లాహౌజ్ ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాది చనిపోతే కన్నీరు పెట్టిన మీరు, ఇప్పటివరకు ఒక్కసారి కూడా భారత సైనికుల త్యాగాల గురించి ఒక్క మాట కూడా ఎందుకు మాట్లాడలేదని సోనియాను ప్రశ్నించారు.

మురసు తుఫాన్ నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష..

మురసు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు, విద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయ తదితర శాఖల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. తుపాను బాధితులకు నిత్యావసర సరకుల పంపిణీ, తక్షణ ఆర్థిక సాయం అందించే ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పంట నష్టం అంచనాలను త్వరగా పూర్త

కార్యకర్తలపై

దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదు



-- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త కూరాకుల సంతోష్ కుమార్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ.. ధైర్యం, భరోసా

సమస్త ప్రక్షాళనం– సదాశివపేట

సదాశివపేట మండలం సూరారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త కూరాకుల సంతోష్ కుమార్ ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్ దుర్భాషలాడుతూ, చంపేస్తానని బెదిరించడంతో భయాందోళనకు గురైన బాధిత కుటుంబాన్ని సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గారు పరామర్శించారు.ఈ ఘటనపై వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూరారం గ్రామానికి వెళ్లి సంతోష్ కుమార్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

రాజకీయ కక్షలతో వ్యక్తిగత దాడులకు దిగడం, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజకీయాలు ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలి తప్ప, బెదిరింపులు, దౌర్జన్యాలకు తావుండకూడదని స్పష్టం చేశారు. కార్యకర్తల ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలను సహించేది లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు గోపాల్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ యాదవ్, గొల్లగూడెం సర్పంచ్ మునిగే నవీన్, కౌన్సిలర్ కలియుముద్దీన్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, మండల యువత అధ్యక్షులు నరేష్ గౌడ్, మైనార్టీ అధ్యక్షులు నిజామొద్దీన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్, మాజీ సర్పంచ్ సలావుద్దీన్, శ్రీహరి, నాయకులు రమేష్, రాందాస్, రాజు గౌడ్, భిక్షపతి, యూసుఫ్, మనోహర్, నజీర్ పటేల్, సర్వేశ్వర్, మల్లేశం, బందెయ్య, ఇలియాస్, కమురుద్దీన్, అలీముద్దీన్, తుల్జయ తదితరులు పాల్గొన్నారు.

దుకాణం బాగా నడుపు..

అమ్మను మంచిగా చూసుకో

-అమ్మని పట్టించుకోవడం లేదని నాకు తెలిస్తే.. చెంప పగులగొడుతా

-చిరు వ్యాపారిని సుతిమెత్తగా హెచ్చరించిన జగ్గారెడ్డి

-సంగారెడ్డి గంజ్ మైదాన్ వద్ద కల్లు కాంపౌండ్ లో మిర్చీ దుకాణం నిర్వహిస్తున్న వ్యక్తితో జగ్గారెడ్డి ముచ్చట?

-దుకాణంలో సామాన్లు తెచ్చుకోవడానికి రూ. 10 వేల సాయం



సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి గంజ్ మైదాన్ ప్రాంతాన్ని శనివారం జగ్గారెడ్డి పరిశీలించారు. తన కుమారుడి వివాహ వేడుక ఏర్పాట్లకు సంబంధించి.. గంజ్ మైదాన్ లో చయాల్సిన ఏర్పాట్ల గురించి చర్చించారు. ఈ సందర్భంగా పక్కనే ఉన్న కళ్ళు కాంపౌండ్ లోకి వెళ్లారు. అక్కడ మిర్చీలు అమ్ముతున్న వ్యక్తితో జగ్గారెడ్డి సరదాగా ముచ్చటించారు. "గతంలో సైకిల్ పుల్లలకు మాంసం పెట్టి, సీకులు కాల్చి ఇచ్చేవారు కదా? ఇప్పుడు మటన్ సీకులు తయారు చేయడం లేదా? "అంటూ జగ్గారెడ్డి అడిగారు. ఇప్పుడు సీకులు తయారు చేయడం లేదని, మిర్చీలు అమ్ముతున్నానని ఆ చిరు వ్యాపారి చెప్పారు.

అమ్మ ఎలా వుంది అని అడిగిన జగ్గారెడ్డి

అమ్మ ఎలా ఉంది.. అంటూ ఆ చిరు వ్యాపారిని జగ్గారెడ్డి అడిగారు. దుకాణం మంచిగా అభివృద్ధి చేసుకోవడానికి కూడా సాయం చేస్తానన్నారు. ఇంతలో పక్కనున్న వ్యక్తి ఒకరు.. అమ్మను సరిగా చూసుకోమని అతడికి చెప్పండి అంటూ జగ్గారెడ్డికి సూచించారు. ఈ విషయమై స్పందించిన జగ్గారెడ్డి..."అమ్మను మంచిగా చూసుకోవడానికి ఏం రోగం రా మీకు. ఇదిగో ఈ రూ. 10వేలు తీసుకో. దుకాణంలోకి కావాల్సిన వస్తువులు తెచ్చుకో. దుకాణం బాగా నడుపు. అమ్మను మంచిగా చూసుకో. అమ్మని పట్టించుకోవడంలేదని నాకు తెలిస్తే చెంప పగుల గొడుతా " అంటూ సుతిమెత్తగా జగ్గారెడ్డి హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సమస్య పరిష్కరించాలి

-కరువు మండలాలకు నిధులు కేటాయించాలి

-పేదలకు 14 రకాల నిత్యావసర సరుకులు ఇవ్వాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి బ్యూరో:సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్ కేటాయించాలని, సమస్య పరిష్కరించాలి సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సంగారెడ్డి సుందరయ్య భవన్ జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ... పత్తి క్వింటాల్ కు 9,500 రూపాయలు ఇవ్వాలని, కౌలు రైతులను తక్షణమే ఆదుకోవాలని గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్లినో కరువు ప్రభావంతోటి పత్తి, వరి, మొక్క జొన్న పంట



తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. ఎకరాకు మూడు క్వింటాళ్ళ పత్తి కూడా సరిగా రావడం లేదని అన్నారు. రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి క్వింటాల్ కు 9500 ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కౌలు రైతులు పంట రాక అప్పుల పాలవుతున్నారని అన్నారు తక్షణమే కౌలు రైతులకు ఎకరాకు 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు సంగారెడ్డి జిల్లాలోని 28 మండలాలకు కరువు నిధులను వెంటనే కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పేదలకు 14రకాల నిత్యావసర సరుకులు రేషన్ షాప్ ల ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా మంచినీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సిములు, యాదగిరి రాజయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ సరుకుల పంపిణీ పాత పద్ధతిలోనే కొనసాగించాలి

-ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రజినీకాంత్

-సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

-సెంట్రలైజ్డ్ క్యాంటీన్ పద్ధతిని రద్దు చేయాలి

సమస్త ప్రక్షాళనం :ప్రభుత్వ హాస్టళ్లకు చేపడుతున్న కేంద్రీకృత సరుకుల పంపిణీ విధానంలో నాసిరకం సరుకులను సరఫరా చేస్తూ, మార్కెట్ కంటే రెండింతలు అధిక ధరలను కేటాయించడం ఏ రకంగా సరైనదో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రజినీకాంత్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ 'సెంట్రలైజ్డ్' విధానంలో తీవ్ర లోపాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. శనివారం సంగారెడ్డిలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశంలో రజినీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మార్కెట్‌లో కారం, పసుపు, పప్పుధాన్యాలు తక్కువ ధరకే లభిస్తున్నప్పటికీ, ఈ కేంద్రీకృత విధానంలో



రెండింతల అదనపు ధరలు నిర్ణయించి, బలవంతంగా తమ వద్దే కొనాలని వార్డెన్లపై ఒత్తిడి తెస్తున్నారని మండిపడ్డారు. బయట మార్కెట్‌లో రూ.170 లకు లభించే మంచి నూనె ప్యాకెట్‌కు ఈ విధానంలో రూ. 270 కి పైగా చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ విధానం వల్ల హాస్టళ్లకు సరిపడా సరుకులను కాంట్రాక్టర్లు సక్రమంగా అందించడం లేదు. పాలు, గుడ్లు, కూరగాయలు, చికెన్ వంటి నిత్యావసర వస్తువుల ధరలు ప్రతిరోజూ మారుతుంటాయి. మార్కెట్‌లో ధరల స్థిరత్వం లేకపోవడం వల్ల సరుకులు కొనుగోలు చేయడం వార్డెన్లకు తీవ్ర తలనొప్పిగా మారడమే కాకుండా అదనపు భారం పడుతోంది. ఫలితంగా విద్యార్థులకు పాలు, గుడ్లు, చికెన్ సరైన మోతాదులో అందించలేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి" అని తెలిపారు. వెంటనే ఈ కేంద్రీకృత పంపిణీ పద్ధతిని స్వస్తి చెప్పి, పాత పద్ధతిలోనే హాస్టళ్లకు సరుకుల పంపిణీని కొనసాగించాలని రజినీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి అర్జున్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చీకట్లను పారద్రోలి ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నిండాలి

-సంగారెడ్డి జిల్లా, నియోజవర్గ ప్రజలకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ దీపావళి శుభాకాంక్షలు



సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా, నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ సందర్భంగా సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగను ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య, సురక్షితంగా జరుపుకోవాలని కోరారు. ప్రజల ఇళ్లలో ఆనందాల వెలుగులు నిండాలని, చింతా ప్రభాకర్ ఆకాంక్షించారు.

వార్డుల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల పురోగతిని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్



సమస్త ప్రక్షాళనం జిన్నారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 12, 15వ వార్డుల్లో చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ పరిశీలించారు. ఆయా వార్డుల్లో జరుగుతున్న పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి వస్తే మురుగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. పనులు చేపట్టే సమయంలో స్థానిక ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వార్డుల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ చిమ్ముల సంధ్య, వార్డు కౌన్సిలర్లు ఆకుల మాధవి, కత్తుల రమేష్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దీపావళి వేళ జాగ్రత్తలు పాటించాలి

-ఎస్సై పోచయ్య



సమస్త ప్రక్షాళనం రేగోడు:– ప్రతిఇంటా వెలుగులు నింపే దీపావళి రానేవచ్చింది. ఈ పండుగ సందర్భంగా అన్ని వయసుల వారూ ఇష్టంగా టపాసులు కాలుస్తారు. కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా సంబరాలు జరుపుకొంటారని రేగోడ్ ఎస్సై పోచయ్య అన్నారు. మండల ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలని ఎస్సై తెలిపారు. బాణసంచా నుంచి వెలువడే పొగలోని కాలుష్య కణాలు.. ఆరోగ్యానికి హాని చేస్తాయి. కళ్లపై, ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతాయి.శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలిగిస్తాయి. ఈ టపాసుల కారణంగా అగ్నిప్రమాదాలూ జరగొచ్చు. అందుకే బాణసంచా కాలుస్తున్నప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం శ్రేయస్కరమన్నారు.టపాసులు కాలుస్తున్నప్పుడు వాటికి తగినంత దూరంలో ఉండాలని పేలుతున్న బాణసంచాకు దగ్గరగా వెళ్లకూడదని అలాగే పెద్దల సమక్షంలో మాత్రమే పిల్లలను టపాసులు కాల్చడానికి అనుమతించాలని అన్నారు.క్రాకర్ల నుంచి వెలువడే ప్రమాదకర పొగ ఇంటిలోకి రాకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలి.

సిద్దిపేట జిల్లా స్థాయి పోలీస్ ఫ్లాగ్ డే వ్యాసరచన పోటీలలో సత్తా చాటిన శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు



సమస్త ప్రక్షాళనం బెజ్జంకి:సిద్దిపేట జిల్లా స్థాయిలో పోలీస్ ఫ్లాగ్ డే (పోలీస్ సంస్మరణ దినోత్సవం -- 2026) సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో శ్రీ విద్యానికేతన్ హై స్కూల్, బెజ్జంకి విద్యార్థులు ప్రతిభ కనబరిచి పాఠశాలకు విశేష గుర్తింపు, గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ పోటీలలో మన పాఠశాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు. భావన ప్రథమ బహుమతి సాధించగా, ఎం. ఆదిత్య తృతీయ బహుమతి సాధించి జిల్లా స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల విజయాలను గుర్తిస్తూ, సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కుశాల్కర్ సుభాష్ చంద్రబోస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకోవడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.విద్యార్థులు సాధించిన ఈ విజయాల పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. .ఈ విజయం శ్రీ విద్యానికేతన్ హై స్కూల్, బెజ్జంకి పాఠశాలకు ఎంతో గర్వకారణం అన్నారు.భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఇలాగే మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ఆకాంక్షించారు.

అయ్యప్ప స్వాములకు ప్లేట్లు, గ్లాసులు బహూకరణ.



సమస్త ప్రక్షాళనం హత్నూర: హత్నూర మండలం నస్తీపూర్ రామాలయం లోని అయ్యప్ప స్వాములకు బిఆర్ఎస్ నాయకులు మాచునూరి సురేష్ ప్లేట్లు గ్లాసులను శనివారం బహుకరించారు. 50 ప్లేట్లు, 50 గ్లాసులతో పాటు పూజా సామాగ్రి, వంట సామాగ్రిని అయ్యప్ప స్వాములకు అందించినట్లు సురేష్ తెలిపారు. ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాసులు వాడడం వల్ల ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు ఉన్నాయని ఇందుకోసం అయ్యప్ప స్వాములకు తమ వంతు సహాయం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వామి అంజన్న, అయ్యప్ప స్వాములు నరేందర్ స్వామి, టిల్లు స్వామి, మల్లికార్జున్ స్వామి, సాయిలు స్వామి, మహేష్ స్వామి,అయ్యప్ప దీక్ష స్వాములు స్థానిక నాయకులు ఉన్నారు.

అందరికీ ఆహ్వానం... మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి



సమస్త ప్రక్షాళనంరాయికోడ్:రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం ఒక సంవత్సరం పూర్తి కావడంతో,తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర వైద్యాఆరోగ్య శాఖ దామోదర రాజనర్సింహ ఆదేశాలతో మండలంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలు సంవత్సరం పూర్తైన సందర్భంగా గృహ ప్రవేశం జరిగిన ఇందిరమ్మ ఇళ్ళలో లబ్దిదారులతో పాటు గ్రామ సర్పంచులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పండుగ కార్యక్రమంను ఘనంగా నిర్వహించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోల కేదార్ నాథ్ పాటిల్ సూచించారు

హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీ సీ సజ్జనార్ దీపావళి శుభాకాంక్షలు



సమస్త ప్రక్షాళనం-హైదరాబాద్ దీపావళి పండుగ సందర్భంగా నగర ప్రజలందరికీ హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సిపి. సజ్జనార్, శుభాకాంక్షలు తెలిపారు.చీకటిపై వెలుగు విజయానికి ప్రతీక అయిన దీపావళి ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం, ఆరోగ్యం, శాంతి, సౌభాగ్యం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.పండుగను సురక్షితంగా, పర్యావరణహితంగా జరుపుకోవాలని సూచించారు. బాణాసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల భద్రత కోసం నగర పోలీసులు అప్రమత్తంగా ఉంటారని ఆయన తెలిపారు.

చీకటిపై వెలుగుల విజయం.. దేశ ప్రజలకు రాష్ట్రపతి, ప్రధాని దీపావళి శుభాకాంక్షలు

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ విలువలను అనుసరిస్తూ వికసిత్ భారత్ నిర్మాణంలో యువత ఉత్సాహంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని, సమాజంలో సౌభ్రాతృత్వంతో మెలగాలని సూచించారు. దేశంలో, విదేశాల్లో నివసిస్తున్న భారతీయులందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.దీపావళి పండుగకు సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యం ఉందని రాష్ట్రపతి పేర్కొన్నారు. రావణుడిపై విజయం సాధించిన అనంతరం శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంలో ప్రజలు దీపాలు వెలిగించి స్వాగతం పలికారని గుర్తుచేశారు. ఈ వేడుక రామరాజ్య శుభారంభానికి ప్రతీకగా నిలిచిందన్నారు. చెడు లక్షణాలపై సద్గుణాల విజయం, కష్టాల నుంచి విముక్తి పొంది సుఖసంతోషాలతో కూడిన జీవితం ప్రారంభం కావడాన్ని దీపావళి సూచిస్తుందని తెలిపారు.

సంగారెడ్డి పట్టణ అభివృద్ధే లక్ష్యం మౌలిక కూన వనిత సంతోష్ 35వ వార్డు లో

10 లక్షల 9వ వార్డులో 45 లక్షలు అభివృద్ధి పనులు లో శంకుస్థాపన





సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎస్ రాజు 7 నవంబర్ 2026 సంగారెడ్డి పట్టణంలోని 9వ వార్డు సప్తగిరి కాలనీలో రూ.45 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను, అదేవిధంగా 35వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు శ్రీలత శ్రీశైలం, నర్సమ్మ ప్రసాద్ ,సంగీత మహేష్ సతీష్ రెడ్డి ,వంశీ, శైలేష్ రెడ్డి,రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు సురేష్, కిరణ్ రమేష్ వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్‌తదితరులు పాల్గొన్నారు

మంజూరైన ఇందిరమ్మ ఇల్లు సత్వరం నిర్మించుకోవాలి.

మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి.



సమస్త ప్రక్షాళనం జోగిపేట్. మంజూరి అయిన ఇందిరమ్మ ఇండ్లను సత్వరం పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని ఆందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణారెడ్డి తెలిపారు. అందోల్ జోగిపేట మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కృషితో అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని మంజూరు అయిన వారు తొందరగా కట్టుకోవాలని ఇంకేమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. అర్హులైన వారు ఇంకా ఎంతమంది ఉన్నా వారికి మంజూరు చేయడానికి మన మంత్రిగారు రెడీగా ఉన్నారని ఆయన తెలిపారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబు, మున్సిపల్ కమిషనర్ తిరుపతిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, గడ్డిఅరుణ్ కుమార్, మర్రి అరుణకుమారి, మాజీ కౌన్సిలర్లు పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, నాని, దుర్గేష్, అల్లే శ్రీకాంత్ కోఆప్షన్ సభ్యులు జి షాన్, నాయకులు అనిల్ కుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు

ప్రతి ఒక్కరి జీవితాల్లో దీపావళి

కొత్త ఆశలు, ఆనందాలు, అభివృద్ధి, శాంతి సౌభాగ్యాలను తీసుకురావాలి



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ సంగారెడ్డి జిల్లా 108 ఈఎంఈ (జువీజు) ఎం.నరేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ జరుపుకొంటామన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో దీపావళి కొత్త ఆశలు, ఆనందాలు, అభివృద్ధి, శాంతి సౌభాగ్యాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ పండుగ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ప్రజలకు వారు కొన్ని సూచనలు చేశారు.దీపావళి వెలుగుల పండుగ. అయితే, ఈ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేటప్పుడు కొన్ని చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. మొదటగా క్రాకర్స్ (బాణసంచా) టపాసులు కాల్చేటప్పుడు ఎల్లప్పుడూ ఇళ్ల లోపల కాకుండా, మైదానాలు లేదా ఖాళీ స్థలాలు వంటి బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే కాల్చాలన్నారు. అదేవిధంగా పండుగ సమయంలో
కాటన్ (పత్తి) దుస్తులను ధరించడం మంచిదన్నారు. నైలాన్, సిల్క్, లేదా సింథటిక్ దుస్తులను అస్సలు వేసుకోకూడదని అన్నారు. ఎందుకంటే ఇవి త్వరగా నిప్పును అంటుకుంటాయని అన్నారు. అలాగే వదులుగా ఉండే బట్టలు కాకుండా కాస్త ఒంటికి సరిపోయేలా ఉండేవి ఎంచుకోవాలన్నారు.
చిన్న పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దలు ఖచ్చితంగా పక్కనే ఉండి గమనించాలని. వారికి పొడవైన అగర్బత్తి లేదా కొవ్వత్తి ఇవ్వడం మంచిదని కోరారు.
బాణసంచాకు నిప్పు పెట్టేటప్పుడు ముఖాన్ని గానీ, శరీరాన్ని గానీ దానికి నేరుగా పైన ఉంచకూడదు అన్నారు. పక్కకు వంగి నిప్పు అంటించి వెంటనే దూరంగా జరగాలని ఈ సందర్భంగా వారు చెప్పారు. కాలుతున్న లేదా వెలుగుతున్న ఏ బాణసంచానూ చేతితో పట్టుకోకూడదని. ముఖ్యంగా ఫ్లవర్ పాట్స్ (చిచ్చుబుడ్లు), రాకెట్లు, బాంబులను చేతిలో పట్టుకుని కాల్చడం ప్రమాదకరం అన్నారు.
ఒక్కోసారి నిప్పు పెట్టినా కొన్ని బాంబులు లేదా టపాసులు వెలగవు. అలాంటి వాటిపై వెంటనే నీళ్లు పోయాలి అంతేగానీ, ఎందుకు వెలగలేదా అని దగ్గరకు వెళ్లి చూడకూడదని అన్నారు. టపాసులను ప్యాంట్ లేదా షర్ట్ జేబుల్లో అస్సలు ఉంచుకోవద్దన్నారు.
పార్క్ చేసిన బైకులు, కార్లు లేదా గ్యాస్ సిలిండర్ల వంటి ప్రమాదకరమైన వస్తువుల దగ్గర బాణాసంచా కాల్చకూడదన్నారు. కాళ్లకు ఖచ్చితంగా చెప్పులు లేదా బూట్లు వేసుకోవాలి.
టపాసులు కాల్చే ప్రదేశంలో ముందుజాగ్రత్తగా ఒక బకెట్ నీరు, ఇసుక మరియు ప్రథమ చికిత్స (ఖీఅతీర్ ూఅఎ) కిట్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.
పిల్లలను ఒంటరిగా టపాసులు కాల్చని వద్దన్నారు. ఖచ్చితంగా పెద్దల పర్యవేక్షణ ఉండాలన్నారు.
టపాసులు కాల్చడానికి ముందు చేతులకు ఆల్కహాల్ ఆధారిత హ్యాండ్ శానిటైజర్లు రాసుకోవద్దన్నారు. ఎందుకంటే ఇవి త్వరగా మంటలను ఆకర్షిస్తాయని చేతులు కడుక్కున్న తర్వాతే టపాసులు ముట్టుకోవాలని సందర్భంగా వారు చెప్పారు.
ఈ సందర్భంగా మా యొక్క 108 డిపార్ట్మెంట్ అంబులెన్స్‌ల అలర్ట్ పొజిషనింగ్ ఉంచామని అనగా: ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉండే ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, జాతీయ రహదారులు (ఎఱస్త్రష్ట్రఱుఎం) మరియు బాణసంచా ఎక్కువగా కాల్చే మైదానాలకు సమీపంలో అంబులెన్స్‌లను ముందస్తుగా నిలిపి ఉంచుతామని అన్నారు.
పండుగ రోజుల్లో ఎమర్జెన్సీ కాల్స్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున, 108 సిబ్బందికి (పైలట్లు, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు) సెలవులను రద్దు చేసి 24 గంటలూ అందుబాటులో ఉండేలా షిఫ్టులను ప్లాన్ చేశామని అన్నారు.కాలిన గాయాలకు సంబంధించిన ప్రత్యేక మందులు (Burn Ointments, IV Fluids), అదనపు ఆక్సిజన్ సిలిండర్లు, ప్రథమ చికిత్స కిట్లు (First Aid Kits) మరియు సర్జికల్ సామాగ్రిని ప్రతి అంబులెన్స్‌లో ముందస్తుగానే నింపి ఉంచామని తెలియజేశారు.
పండుగ పూట వచ్చే వందలాది ఎమర్జెన్సీ కాల్స్‌ను వేగంగా స్వీకరించడానికి వీలుగా ప్రధాన కంట్రోల్ రూమ్‌లలో అదనపు సిబ్బందిని నియమించామని కాల్ వచ్చిన వెంటనే నిమిషాల వ్యవధిలో అంబులెన్స్ బయలుదేరేలా పర్యవేక్షిస్తున్నామని ఫైర్ డిపార్ట్‌మెంట్ (అగ్నిమాపక శాఖ) మరియు స్థానిక పోలీసులతో



108 బృందాలు నిరంతరం సమన్వయం చేసుకుంటున్నామని ప్రమాదం జరిగిన చోటికి అంబులెన్స్‌తో పాటు అవసరమైతే ఫైర్ ఇంజిన్ కూడా వేగంగా చేరుకునేలా నెట్‌వర్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.ప్రభుత్వ మరియు ప్రధాన ప్రైవేట్ ఆసుపత్రుల ట్రౌమా కేర్ విభాగాలతో (ఠఖీబఎఖి ఱుతీవ బఅఖీం) 108 మేనేజ్‌మెంట్ ముందుగానే మాట్లాడమని ప్రమాద బాధితులను తీసుకురాగానే వెంటనే అడ్మిట్ చేసుకునేలా బెడ్స్ అందుబాటులో ఉంచామని అన్నారు.

ఎం నరేష్ సంగారెడ్డి జిల్లా
ఈఎంఈ (EME) 108 GVK EMRI
గ్రీన్ హెల్త్ సర్వీసెస్